News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :250 | ఖమ్మం | సోమవారం అక్టోబర్ 20, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి..




చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ వెలుగుల పండుగను రాష్ట్రంలోని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు రేవంత్. దీపాల కాంతులతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని కోరుకున్నారు .హైదరాబాద్: దేశవ్యాప్తంగా దీపావళి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు

వివరాలు 2లో..



### సెలవు

పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు. దీపావళి పండుగ సందర్భంగా సోమవారం పత్రికకు సెలవు. మంగళవారం పునః ప్రారంభం.



# బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందం

## ఆ రెండు పార్టీలు కలిసి కాంగ్రెస్‌పై కుట్రకు ప్లాన్

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓట్లు చీల్చాలని చూస్తుండ్రు
- ఆ కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొట్టాలి
- అన్ని కులాలకు అండగా ఉంటం
- రాజీవ్ స్ఫూర్తితో ప్రజా పాలన
- మతతత్వవాదులు బ్రిటీష్ వాళ్ల కంటే ప్రమాదకరం

**సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ సద్భావన అవార్డు అందజేసిన సీఎం రేవంత్**

వివరాలు 2లో..

### హైదరాబాద్ అభివృద్ధికి యాదవుల చేయూత అవసరం

తెలంగాణ అభివృద్ధిలో యాదవులకు సముచిత స్థానం కల్పించడంతో పాటు, వారికి రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు తన ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా యాదవ సోదరులు ఎదురుచూస్తున్న

# కమీషన్ల కోసమే మంత్రుల కొట్లాటలు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రెఫరెండం
## భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



మేడారం జాతర పనుల వివాదాలు మొదలు, బిల్లుల విడుదల వరకు ప్రతి సందర్భంలోనూ కమీషన్ల కోసమే మంత్రులు కొట్లాడుతున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఎన్ని ఆరోపణలొచ్చినా మంత్రులు, సీఎం ఈ అంశంపై స్పందించకుండా దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తెలంగాణభవన్‌లో కేటీఆర్ సమక్షంలో

వివరాలు 2లో..




# తెలంగాణ ఆర్టీఏ చెక్‌పోస్టులపై ఏసీబీ మెరుపు దాడులు..

## పండుగ టైంలో భారీగా పట్టుబడ్డ అక్రమ నగదు!

- దీపావళి పండుగ రద్దీని ఆసరాగా చేసుకుని అక్రమ వసూళ్ల ఆరోపణలు
- సంగారెడ్డి, కొత్తగూడెం, కామారెడ్డి సహా పలు జిల్లాల్లో ఏకకాలంలో సోదాలు
- బోరాజ్ చెక్‌పోస్టులో రూ. 1,26,000 అక్రమ నగదు స్వాధీనం
- వివిధ ప్రాంతాల్లో ప్రైవేట్ వ్యక్తుల నుంచి కూడా భారీగా నగదు సీజ్









# 'జూబ్లీహిల్స్'లో ఓట్లు చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేసింది

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాటల యుద్ధం మరింత ముదిరింది. విపక్షాలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగబోయే ఉప ఎన్నికలో బీజేపీతో ఆ పార్టీ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ఓట్లను చీల్చేందుకే బీఆర్ఎస్ ఈ ఎత్తుగడ వేస్తోందని ఆయన విమర్శించారు.ఆదివారం చారిత్రక చార్మినార్ వద్ద జరిగిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ బీజేపీతో బీఆర్ఎస్ రహస్య ఒప్పందం చేసుకుందని ఆయన ఆరోపించారు. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు 21 శాతం బీజేపీకి బదిలీ కావడమే వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. "ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ అదే రాజకీయ వ్యూహాన్ని అనుసరిస్తోంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఈ రెండు పార్టీల మధ్య పొత్తు రాజకీయాలు కొనసాగుతాయని ఆయన జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓట్లను చీల్చేందుకు బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 21 ఏళ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 18 ఏళ్లకు తగ్గించి దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలోపేతం చేశారని గుర్తుచేశారు. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ చార్మినార్ నుంచి ప్రారంభించిన సద్భావన యాత్ర స్ఫూర్తిని కొనసాగించడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అనంతరం, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సల్మాన్ ఖుర్షీద్‌కు రాజీవ్ గాంధీ సద్భావన పురస్కారాన్ని సీఎం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తదితర నేతలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి యాదవుల చేయూత అవసరం

- మొదటి పేజి తరువాయి

సదర్ ఉత్సవాన్ని తమ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించిందని ఆయన ప్రకటించారు.ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన సదర్ ఉత్సవ వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సమాజం పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారి సహకారంతోనే నగరాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలమని అభిప్రాయపడ్డారు.గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యాదవుల ఆకాంక్షను నెరవేర్చిందని తెలిపారు. "తెలంగాణ ప్రభుత్వంలో యాదవులది అత్యంత కీలకమైన పాత్ర. వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు పార్టీ అధిష్ఠానానికి సిఫార్సు చేస్తాను" అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి యాదవులకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో ముందుందని గుర్తుచేశారు. హైదరాబాద్ అభివృద్ధి, తెలంగాణ ప్రగతికి యాదవుల సహకారం ఎంతో అవసరమని, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రకటనతో సదర్ ఉత్సవ ప్రాంగణంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

# తెలంగాణ ఆర్టీఏ చెక్‌పోస్టులపై ఏసీబీ మెరుపు దాడులు..

దీపావళి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని ఆర్టీఏ చెక్‌పోస్టుల వద్ద అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రంగంలోకి దిగారు. తెలంగాణ వ్యాప్తంగా పలు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులపై శనివారం రాత్రి నుంచి ఆదివారం వరకు ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో పలుచోట్ల లెక్కల్లో చూపని భారీ మొత్తంలో నగదును స్వాధీనం చేసుకున్నారు.

సంగారెడ్డి జిల్లాలోని మడ్గి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులతో పాటు ఆదిలాబాద్, కామారెడ్డి, కొమరం భీం జిల్లాల్లోని పలు ఆర్టీఏ చెక్‌పోస్టుల వద్ద ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో భాగంగా కొమరం భీం జిల్లాలోని బోరాజ్ చెక్‌పోస్టులో రూ. 1,26,000, వాంకిడి చెక్‌పోస్టులో రూ. 5,100 అక్రమ నగదును అధికారులు గుర్తించి సీజ్ చేశారు.ఇదే తరహాలో కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సాలబత్‌పూర్ ఆర్‌టీవో చెక్‌పోస్టులోనూ సోదాలు జరిగాయి. బిక్కనూరు మండలం పొందుర్తి ఆర్టీఏ చెక్‌పాయింట్ వద్ద ప్రైవేట్ వ్యక్తుల నుంచి రూ. 51,300 స్వాధీనం చేసుకున్నారు. ఇతర ప్రాంతాల్లోనూ మరో రూ. 3,000 పట్టుబడింది. దీపావళి పండుగకు తెలంగాణ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లే వాహనదారుల నుంచి కొందరు సిబ్బంది అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులతో ఏసీబీ ఈ చర్యలు చేపట్టినట్టు తెలుస్తోంది. సరిహద్దు జిల్లాల్లోని చెక్‌పోస్టులపై నిఘాను మరింత కట్టుదిట్టం చేసినట్లు అధికారులు తెలిపారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి..

- మొదటి పేజి తరువాయి

తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కొత్త వెలుగులు తీసుకువచ్చిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ వెలుగుల పండుగను రాష్ట్రంలోని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు రేవంత్.

దీపాల కాంతులతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ముఖ్యమంత్రి రేవంత్ కోరుకున్నారు. పర్యావరణానికి హాని కలిగించకుండా చిన్నాపెద్ద ప్రతిఒక్కరూ ఆనందంగా దీపావళి జరుపుకోవాలని, ప్రమాదాలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కాగా, తెలుగు రాష్ట్రాల్లో దీపావళి సంబరాలు మార్మోగిపోతున్నాయి. టపాసులు, పూజా సామగ్రి కొనుగోళ్లతో మార్కెట్లు కిక్కిరిపోతున్నాయి.






# కమీషన్ల కోసమే మంత్రుల కొట్లాటలు

- మొదటి పేజి తరువాయి

ఆదివారం భారాసలో చేరారు. ఆయన వారికి కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. "ప్రజల సొమ్మును దోచుకుంటూ, కమీషన్ల కోసం మంత్రులు కొట్లాడితే పరిపాలన పట్టించుకునేది ఎవరు? జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు రెఫరెండం. ఈ ఎన్నిక.. పాలన, శాంతిభద్రతలు, ప్రభుత్వ విశ్వసనీయతకు పరీక్షగా నిలుస్తుంది. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ మోసాన్ని గమనించి ప్రజలు ఓటు వేయాలి.

రేవంత్‌రెడ్డి పరిపాలనలో బుల్డోజర్ రాజ్ వచ్చింది. పాలనలో సంపూర్ణ వైఫల్యం కొనసాగుతోంది. హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కుంటుపడింది. ప్రజలున్న ప్రాంతాలను పక్కనపెట్టి, తమ భూములకు మరింత ధర పెరిగేలా భవిష్యత్తు లేని ఫ్యూచర్‌సిటీ వైపు అడ్డగోలుగా సొమ్మును ఖర్చు పెట్టేందుకు రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. బీసీ రిజర్వేషన్లలో కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలను పూర్తిగా మోసం చేసింది. వారి మోసాన్ని కోర్టు ఎండగట్టింది. బీసీలను మోసంచేసే ఉద్దేశంతో కాంగ్రెస్, భాజపా తెలంగాణలో నాటకాలు ఆడుతున్నాయి. నిజంగా చిత్తశుద్ధి ఉంటే రెండు పార్టీల ఎంపీలు దిల్లీలో తమ అధిష్ఠానాలపై ఒత్తిడి తీసుకొచ్చి పార్లమెంటులో బిల్లుపెట్టే ప్రయత్నం చేయాలి. బీసీలకు 42% రిజర్వేషన్ కోసం రాజ్యాంగ సవరణ తీసుకొచ్చేందుకు ఆయా పార్టీలు ప్రయత్నం చేయాలి. దీనికి మా రాజ్యసభ సభ్యుల ద్వారా పూర్తి మద్దతు అందిస్తాం" అని పేర్కొన్నారు. భారాసలో చేరినవారిలో 2018లో జూబ్లీహిల్స్ నుంచి బీఎస్పీ అభ్యర్థిగా పోటీచేసిన అంజిబాబు, రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, పెద్దషాపూర్ మాజీ సర్పంచి చెక్కల చంద్రశేఖర్‌తోపాటు కాంగ్రెస్ నుంచి పలువురు మైనారిటీ మహిళా నాయకులు, రహ్మత్‌నగర్‌కు చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పార్టీ నేతలు శ్రీధర్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








## కొత్త కాలనీలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన..

### లైన్స్ క్లబ్ మరియు వికాస తరంగిణి వారికి ధన్యవాదాలు తెలిపిన సిపిఎం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 19,**అశోక్ నగర్ కొత్త కాలనీలో ఆదివారం లైన్స్ క్లబ్ భద్రాచలం వికాస తరంగణి సంయుక్తంగా నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసిందని నిరుపేదలు రోజువారి కూలీలు అధికంగా నివాసముండే కొత్త కాలనీలో ఇటువంటి ఉచిత మేఘ వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీ యమని లైన్స్ క్లబ్ వికాస తరంగిణి భద్రాచలం శాఖలకు సిపిఐఎం పట్టణ కమిటీ నుండి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు తెలిపారు. వైద్య శిబిరం ముగిసిన అనంతరం వెంకట రామారావు మాట్లాడుతూ డాక్టర్ పిన్నింటి రాజశేఖర్ డాక్టర్ అక్కినేని లోకేష్ డాక్టర్ శ్రీ క్రాంతి, డాక్టర్ తేజశ్రీ లు కొత్త కాలనీ మించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని ఈ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి నాణ్యమైన మందులను సైతం అందించారని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలతో దినదిన అభివృద్ధి అవుతున్న లైన్స్ క్లబ్ భద్రాచలం మారుమూల కాలనీలలో వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని వెంకట రామారావు అన్నారు. గతంలో సైతం వరదల సమయంలో నిర్వాసితులకు లంగ్స్ క్లబ్ భద్రాచలం అండగా నిలిచి నిత్యవసర వస్తువులను అందించిందని గుర్తు చేశారు. గత సంప్రదాయాలను కొనసాగిస్తూ మారుమూల ఏజెన్సీ గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న లైన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పిన్నింటి కమల సిద్ధారెడ్డి ట్రెజరర్ ఎడ్లపల్లి రామారావు తోపాటు తదితర సభ్యులకు సిపిఐ ఎం పార్టీ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని భవిష్యత్తులో లైన్స్ క్లబ్ చేసే ప్రతి కార్యక్రమానికి సిపిఐఎం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారేలి సంతోష్ కుమార్ జోన్ కన్వీనర్ చాట శ్రీనివాసరావు శాఖ కార్యదర్శి గోవర్ధన ఝాన్సీ ఎర్రంశెట్టి పూర్ణిమ సిహెచ్ రమణ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు తదితరులు పాల్గొని లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అభినందించారు

## పరివ్రన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యం లో వృద్ధులు, వికలాంగులు, పేదలకు బియ్యం పంపిణీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 19,** విశ్రాంత ఉద్యోగులు డి.సుబ్బరాజు ఆర్థిక సహకారం అందించి, కార్యక్రమానికి అధ్యక్షత వహించినారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు బియ్యం పంపిణీ చేయడం అభినందయమన్నారు. దాతలు ముందుకు వచ్చి ఎక్కువ కార్యక్రమాలు నిర్వహించేందుకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ విశ్రాంత ఉద్యోగి సుబ్బ రాజు, వి. సుబ్బరాజు సబ్ డిఆర్వో, డి. రామచంద్ర రాజు కాంట్రాక్టర్, బి. వెంకటేశ్వర రావు సాయి సమితి, జి. రామరాజు, ఆర్టిసి రిటైర్డ్ ఉద్యోగి, జివిల్వీ ప్రసాదరావు యం.డి.వో. సెక్షన్, జి. భూషణావు అధ్యక్షులు టిఎస్ఆర్ఎ, జి.వెంకటేశ్వర్లు (జీవా)తో పాటు సంస్థ అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు రాయల రాము, బర్ల జాన్ కుమార్, సుజాత, కొమ్మగిరి నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి ఎడిటర్, జర్నలిస్టులపై కేసులు తక్షణమే ఎత్తివేయాలి

- టీజేయు జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ డిమాండ్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**'సాక్షి' దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి, ఇతర జర్నలిస్టులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు, జనతా టీవీ స్టాఫ్ రిపోర్టర్ మొహమ్మద్ షానూర్ డిమాండ్ చేశారు.

ఆదివారం జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, "వార్త రాయడం జర్నలిస్టు ప్రాధమిక బాధ్యత. వార్తలో పేర్కొన్న అంశాలపై దర్యాప్తు చేసి నిజానిజాలు తెలుసుకోవాలి కానీ, జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం" అని పేర్కొన్నారు.

జర్నలిస్టులపై ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వము తగిన చర్యలు తీసుకోవాలని, మీడియాకు రక్షణ కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజా పసియుద్దిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఖదీర్, కార్యవర్గ సభ్యుడు మొహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ కోర్డినేటర్ గా భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఖాన్ నియామకం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 19,**హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో జరగబోయే ఉప ఎన్నికకు వెంగళరావు నగర్ 99వ డివిజన్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఖాన్ ను నియమించారు. ఏఐసీసీ మైనార్టీ సెల్ చైర్మన్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ ఘరీ ఆదేశానుసారం కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ నేషనల్ కోర్డినేటర్ తెలంగాణ ఇంచార్జ్ షేకిల్ నవాజ్ నియమించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నీ ఏడు డివిజన్స్ గా విభజించి ఇందులో భాగంగా ఒక డివిజన్ 99 వ వెంగల్ రావు నగర్ నాయకులతో ప్రచారం చేసే విధంగా ముస్లిం మైనారిటీ లు అధికంగా ఉన్న డివిజన్స్ కు, అక్కడి స్థానిక ముస్లింస్ నాయకుల కోర్డినేటర్, ఒబ్జర్వర్ గా ప్రచారం బాధ్యత అప్పగిచడం జరిగిందనీ, నాపై నమ్మకంతో జూబ్లీహిల్స్ ఎలక్షన్స్ ప్రచార బాధ్యత కోర్డినేటర్ %డ% ఓబ్జర్వర్ నియమించినదుకు ఇమ్రాన్ ప్రతాప్ ఘరీ ఇంచార్జ్ షేకిల్, నవాజ్, టిపిసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్, డిసిసి ప్రెసిడెంట్ పొదెం వీరయ్య పేరు నిలుచే విధంగా ప్రచారం చేసి, బాధ్యత అప్పగించిన 99 డివిజన్ వెంగళరావు నగర్ లో మెజారిటీ వచ్చేవిధం కృషి చేస్తానని మహమ్మద్ ఖాన్ తెలిపారు.

## బాల్యమిత్రుని దశదిశకర్మకు స్నేహితుల ఆర్థిక సహాయం



**అక్టోబర్ 19 (సీ కే న్యూస్) చేగుంట:**చిన్ననాటి స్నేహితుడు మా ప్రియ మిత్రుడు మరణించడం మాకు త్రివంగ కలసి వేసింది ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మేమంతా కలిసి చదువుకున్నాం వివరాల ప్రకారం చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఎరుకలి ప్రవీణ్, అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నడు మా స్నేహితుడైన ప్రవీణ్, అందరితో కలిసి మెలిసి ఉంటూ ఆటపాటల్లో చురుకుగా పాల్గొనే వాడు, మా స్నేహితుని మరణం మాకెంతో బాధాకరం, స్నేహితుని దశదిశ కర్మకు, స్నేహితులు మా వంతు సహాయం 4500 రూ, ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో, ఎం శ్రీకాంత్, జి యాదగిరి,వై సిద్ధిరాములు, కే నర్సింలు, వై మహేష్,
కొండి మమత, నవనీత, వై మమత, వై లావణ్య, పాల్గొన్నారు

## పాల్వంచలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 19,**పాల్వంచలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ కే టి గ్రూప్స్ డైరెక్టర్ మణుగూరు వాస్తవ్యులు దోసపాటి వెంకటేశ్వరరావు లక్ష్మీ దంపతుల కుమారుడు దోసపాటి కళ్యాణ్ కల్కి, మనీషా ల వివాహ రిసెప్షన్ పాల్వంచ సుగుణ గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

పాత పాల్వంచకు చెందిన మహమ్మద్ హబీబ్ (లేటు) కుమార్తె వివాహము లండన్ లో ఉంటున్న ములుగు జిల్లా నివాసితో పాల్వంచ షాది ఖానా లో జరిగింది. ఈ కార్యక్రమంలో లికొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. షాది ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో



కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, పైడిపల్లి మహేష్,ఉండేటి శాంతి వర్ధన్,సందు ప్రభాకర్,ఎస్కె రహమాన్,ఎండి షబ్బీర్,ఎండి కుర్షీద్,ఎండి రఫీ,కాజామియా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలి.





జిల్లా కలెక్టర్ జితేష్.వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 19,**ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

పండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. సురక్షితమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవడంతోపాటు ప్రమాదాలను నివారించుకోవాలని, పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించకుండా హరితదీపావళి జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో

### యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంలో ఎక్కడా రాజీ ఉండకూడదు అని అధికారులు, గుత్తేదారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

స్కూల్ నిర్మాణ పనులను పునాది దగ్గరుండి పరిశీలించిన డిప్యూటీ సీఎం కూలీలను పెంచి పనుల వేగం పెంచాలని ఆదేశాలు జారీ చేశారు.

ఉపయోగించే మెటీరియల్ విషయంలోనూ నాణ్యతను కాపాడాలని సూచించారు.

రహదారులు మరియు అనుసంధాన సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే అతిపెద్ద ఆస్తి.

తెలంగాణ బిడ్డలకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది" అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసిన పబ్బు రాజు గౌడ్



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) అక్టోబర్19:**మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఏఐసీసీ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎంపికలో భాగంగా జిల్లాకి ఆబ్జర్వర్ గా విచ్చేసిన శరత్ రౌత్ ఏ ఐ సి సి పర్యవేక్షకులు ఒడిశా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు , పీసీసీ కోఆర్డినేటర్లు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రఘుమయిమరియు రంగనాథ్ లను కలిసి కోమటిరెడ్డి బ్రదర్స్ ఆశీస్సులతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి దరఖాస్తును అందచేసిన మునుగోడు ఎన్నికల ఇంఛార్జి పబ్బు రాజు గౌడ్.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ %డ%బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు(చౌటుప్పల్ %డ% నారాయణ పురం) ఆకుల ఇంద్ర సేనారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ పాల్గొన్నారు.

## దీపావళి వెలుగులు.. మీ ఇంట ఆనందపు కాంతులను వెదజల్లాలని

జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ బాధావత్ రవి




**సీకే న్యూస్ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం దీపావళి పర్వదినాన దీపావళి ఎలుగులు మీ ఇంట ఆనందపు కాంతులను వెదజల్లాలని బ్రాహ్మణ బ్రాహ్మణసంచ కాల్చే సమయంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుకుంటూ..దీపావళి పర్వదిన శుభాకాంక్షలు..బాణాసంచా కాల్చే సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరుకుంటున్నాను..ఎస్సై బాదావత్ రవి..

బాణాసంచాలు కాల్చే సమయంలో ముందుగా బకెట్ తో నీళ్ళు సిద్ధంగా ఉంచుకోవాలి. ఎందుకంటే కొన్ని సందర్భాల్లో మంటలు వ్యాపించినప్పుడు వాటిని ఆర్పేందుకు నీరు అవసరమౌతుంది. మండే పదార్థాలకు దూరంగా బాణాసంచా కాల్చాలి. బాణాసంచా కాల్చేటప్పుడు పిల్లలు దూరంగా ఉండేలా చూసుకోవాలి. టపాసులు కాల్చేవారు ధరించే దుస్తుల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. సాధ్యమైనంత వరకు టీ షర్టులు, జీన్స్ వంటి దుస్తులు కాకుండా, వదులుగా ఉండే కాటన్ దుస్తులు వేసుకోవటం మంచిది. టపాసులు కాల్చే సమయంలో కళ్ళ అద్దాలు, పాదరక్షలు ధరించాలి. ఏమైన గాయాలు అయితే వెంటనే సమీపంలోని వైద్యుల వద్దకు వెళ్ళి చికిత్స పొందాలి. ఒకరిని చూసి మరొకరు పోటీపడి బాణాసంచా కాల్చటం మంచిది కాదు. కొన్ని సందర్భాల్లో ఇలాంటివే ప్రమాదాలకు కారణంగా మారతాయి. మద్యం సేవించి అసలు బాణాసంచా కాల్చరాదు. దీపావళి పండుగను పిల్లలు, పెద్దలు, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్ష...

# ఆరూరు గ్రామంలో పిఎసిఎస్ సెంటరు వరి ధాన్య కేంద్రం ప్రారంభోత్సవ ంలో పాల్గొన డిసీసీ ఉపాధ్యక్షులు వాకిటీ అనంతరెడ్డి .

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 19.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామము పిఎసిఎస్ సెంటర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

రైతులు పండించిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చే విధంగా చూసుకొని ఏ గ్రేడ్ ధరకు మాత్రమే అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని. రైతులు వరి ధాన్యాన్ని అమ్మిన 48 గంటల్లోపు బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని మార్కెట్లో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే అగ్రికల్చర్ సిబ్బందికి మరియు పిఎసిఎస్ చైర్మన్ కు నేరుగా ఫోన్ చేసి మాట్లాడవచ్చని రైతులు వరి ధాన్యాన్ని.సరైన ధరకు అమ్మే ఆలోచనల్లో ఉండాలని మీడియా ద్వారా మాట్లాడినారు.



# బోలగాని వెంకట్రామయ్య కు పూలమాలవేసి నివాళులర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బోలగాని వెంకట్రామయ్య మృతిచెందినారు...

వారి పార్థివ దేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించినారు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గౌడ్.. గ్రామ మాజీ సర్పంచ్ బండి సుభద్ర మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కే కాసిం సాహెబ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి తిరపయ్య గ్రామ కాంగ్రెస్ నాయకులుబచ్చు వెంకట నరసయ్య టిడిపి నాయకులు జక్కి వీరబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని పార్థిస్తున్నాం...

# వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ భీమా నాయక్.









సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 19.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని పలు గ్రామాలు జాలుకాలువ, బుర్లగడ్డ,నెమలి కాలువ,లోతుకుంట, నర్సాయిగూడెం, వేములకొండ,

దుప్పెల్లి,నరసాపురం,తుర్కపల్లి,ఎలివేర్తి,గ్రామాలలో ఈరోజు ఐకెపి ఓరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ మరియు అగ్రికల్చర్ సిబ్బంది అన్ని గ్రామాల మార్కెట్లో ఉన్న సిబ్బంది బి వి కే లు, బుక్ కీపర్లు, ఇన్చార్జీలు,కార్యదర్శులు, అధ్యక్షులు,రైతులు అధిక సంఖ్యలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఓపెనింగులో పాల్గొన్నారు. మీడియాతో మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ మాట్లాడుతూ రైతు కష్టపడి పండించే వరి ధాన్యాన్ని అమ్ముకునే వారు ఏ గ్రేడ్ ధరకే మాత్రమే అమ్ముకునే ప్రయత్నం చేయాలని కోరినారు మార్కెట్లో ఏమైనా సమస్య ఉంటే రైతులు నేరుగా నాకు ఫోన్ చేయవచ్చు అని మాట్లాడినారు. కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మండల నాయకులు పులి పలుపుల రాములు గౌడ్ రాచకొండ కృష్ణ మామిడి నరేందర్ రెడ్డి దైవదినం తుమ్మల శ్రీనివాస్ రైతుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ చిట్టేడి వెంకటరామిరెడ్డి.

**రైతులు ఏ గ్రేడు ధరకు అమ్ముకునే విధంగా ప్రయత్నం చేయాలి.**



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 19. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ని అరూరు గ్రామము సెంటరు లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలగ్రామాలు అరూరు, అప్పిరెడ్డిపల్లి, గంగాపురం, గురునాథ్, వెంకటాపురం, ముద్దాపురం, చిత్తాపురం, గోపరాజుపల్లి, మొగిలి పాక, వరి ధాన్యం కేంద్రాలను గౌరవ అధ్యక్షులు పిఎసిఎస్ చైర్మన్ చిట్టేడి వెంకట్రామిరెడ్డి, మరి పాలకవర్గం సిబ్బంది తో పాల్గొని అన్ని గ్రామాల వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభోత్సవం చేసినారు.మీడియాతో చైర్మన్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏ గ్రేడ్ ధరకు మాత్రమే వడ్లను అమ్ముకోవాలని. మార్కెట్లో ఏమైనా వసతులు లేని యెడల నాకు స్వయంగా ఫోన్ చేయవచ్చని అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా అన్ని నేను ఏర్పాటు చేపిస్తానని.రైతులు అధైర్య పడవద్దు అని మీడియా ద్వారా మాట్లాడినారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలు రైతులు సెంటర్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

# మామిళ్ళపల్లిరాములమ్మ చిత్రపటానికి పూలు మాలవేసి నివాళులర్పించిన ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క.



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.బోనకల్లు మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి కొండలరావు నరసింహారావు లా తల్లి గారైన మామిళ్ళపల్లి రాములమ్మ గారు 90 సంవత్సరాలు వృద్ధాప్యంతో మరణించారు వారి కుటుంబాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేసినారు ఈ కార్యక్రమంలోమధిర మాజీ శాసనసభ్యులు శ్రీ కొండ బాల కోటేశ్వరరావు గ్రామ మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబుమరియు ఉమ్మినేని రమేష్ చింతకాని మండలం టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు టిడిపి నాయకులు తాళ్లూరి రాము తదితరులు పాల్గొన్నారు

# మండల పరిధిలో పలు గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ భీమా నాయక్.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 19.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని పలు గ్రామాలు జాలుకాలువ, బుర్లగడ్డ,నెమలి కాలువ,లోతుకుంట, నర్సాయిగూడెం, వేములకొండ, దుప్పెల్లి,నరసాపురం,తుర్కపల్లి,ఎలివేర్తి,గ్రామాలలో ఈరోజు ఐకెపి ఓరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ మరియు అగ్రికల్చర్ సిబ్బంది అన్ని గ్రామాల మార్కెట్లో ఉన్న సిబ్బంది బి వి కే లు, బుక్ కీపర్లు, ఇన్చార్జీలు,కార్యదర్శులు, అధ్యక్షులు,రైతులు అధిక సంఖ్యలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఓపెనింగులో పాల్గొన్నారు. మీడియాతో మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ మాట్లాడుతూ రైతు కష్టపడి పండించే వరి ధాన్యాన్ని అమ్ముకునే వారు ఏ గ్రేడ్ ధరకే మాత్రమే అమ్ముకునే ప్రయత్నం చేయాలని కోరినారు మార్కెట్లో ఏమైనా సమస్య ఉంటే రైతులు నేరుగా నాకు ఫోన్ చేయవచ్చు అని మాట్లాడినారు. కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మండల నాయకులు పులి పలుపుల రాములు గౌడ్ రాచకొండ కృష్ణ మామిడి నరేందర్ రెడ్డి దైవదినం తుమ్మల శ్రీనివాస్ రైతుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









# మధిర నియోజకవర్గంలో హ్యామ్ పద్ధతిలో R&B రోడ్ల అభివృద్ధికి.

**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు కి ప్రత్యేక కృతజ్ఞతలు**

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.

1.మధిర పట్టణానికి 4 లేన్ అవుటర్ రింగ్ రోడ్ నిర్మాణం,

2.మధిర – ఎర్రుపాలెం రోడ్,

3.రాయపట్నం వంతెన నుండి మోటమర్రి రైల్వే స్టేషన్ రోడ్,

4.ఖమ్మం – బోనకల్ రోడ్,

5.మధిర – తుటికుంట్ల రోడ్,

5.జగ్గయ్యపేట – వైరా రోడ్,

6.మధిర – నందిగామ రోడ్లను

రోడ్లు మరియు భవనాల శాఖ ద్వారా హ్యామ్ (%నావీ%) పద్ధతిలో పటిష్ఠపరుస్తూ, విస్తరణ చేయనున్నారు.

ఈ రోడ్ల అభివృద్ధి కోసం హ్యామ్ పద్ధతిలో నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క కి మధిర నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు.





# పొద్దుటూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లయ్య ని కలిసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి .తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామం లో ఇంటిగ్రేటెడ్. రెసిడెన్షియల్ స్కూల్ పరిశీలించుటకు వెళ్తున్న మార్గమధ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంట్యాల పుల్లయ్య నీ కలిసి పరామర్శించడం జరిగినది

# గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు -తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్

అక్టోబర్ 19 (సీ కే న్యూస్) చేగుంట / అంధకారాన్ని పారద్రోలే మహా పర్వదినమైన దీపావళి సందర్భంగా గ్రామప్రజలకు దీపావళి శుభాకాంక్షలు. సర్పంచ్ మాట్లాడుతూ ఈ దీపావళి పండుగ ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐక్యత మరియు అభివృద్ధి దీపాల వెలుగుల వలె విరజిల్లాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో సమృద్ధిగా ఉండాలని ఆ దుర్గ భవాని అమ్మవారిని ప్రార్థిస్తున్నా. ఈ దీపావళి పండుగ వెలుగులు మన గ్రామానికి మరింత వెలుగులు తెచ్చేలా, అభివృద్ధి పథంలో ముందుకు నడిపేలా మారాలని ఆశిస్తున్నాను. గ్రామప్రజలంతా కుటుంబ సభ్యులతో కలసి ఈ పర్వదినాన్ని సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్న. ప్రతి ఇంట్లో పిల్లలు టపాసులు కాల్చే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు,



మీ
బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్
తాజా మాజీ సర్పంచ్
చందాయిపేట

# మమత హాస్పిటల్ చికిత్స పొందుతున్న భారతమ్మను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు మరీదు లక్ష్మీనారాయణ అడ్వకేట్

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.అనారోగ్యంతో ఖమ్మం మమత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిన్న మండవ. బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పర్చగాని ఏడు కొండలు తల్లి పర్చగాని భారతమ్మను పరామర్శించిన చిన్న మండవ భీఆర్ఎస్ నాయకులు మరీదు లక్ష్మీనారాయణ



# 1911 నుంచి లౌవ్రే మ్యూజియంలో అతిపెద్ద దోపిడీలు ఇవే!



పారిస్ లోని ప్రపంచ ప్రఖ్యాత లౌవ్రే మ్యూజియం ఆదివారం నాడు దోపిడీ తర్వాత మూసివేయబడిందని ఫ్రాన్స్ సాంస్కృతిక మంత్రి రచిదా దాటి ధృవీకరించారు. పోలీసులు, మ్యూజియం అధికారులు ప్రస్తుతం ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. దొంగలు నెపోలియన్ కాలం నాటి సుమారు తొమ్మిది ఆభరణాలను దోచుకున్నారని నివేదికలు చెబుతున్నాయి.

అవును... పారిస్ లోని ప్రపంచ ప్రఖ్యాత లౌవ్రే మ్యూజియం దోపిడీ తర్వాత మూసివేయబడిందని ఫ్రాన్స్ సాంస్కృతిక మంత్రి రచిదా దాటి ధృవీకరించారు. ఏమి దొంగిలించబడింది, దోపిడీ ఎలా జరిగిందనే దాని గురించి అధికారికంగా పూర్తి వివరాలు ఇంకా అందాల్సి ఉంది. ఈ నేపథ్యంలో 1911 నుంచి ఇప్పటివరకూ ఈ మ్యూజియంలో జరిగిన దోపిడీలను ఒకసారి పరిశీలిద్దామ్..!

**1911లో మోనాలిసా దొంగతనం!:**

ఆగస్టు 21, 1911న విన్సెంజో పెరుగ్గియా అనే వ్యక్తి.. లౌవ్రే నుండి లియోనార్డో డా విన్సీ సృష్టించిన అద్భుత కళాఖండం 'మోనాలిసా'ను దొంగిలించాడు. మ్యూజియం ఉద్యోగిగా మారువేషంలో అతను రాత్రంతా దాక్కుని, మరుసటి రోజు ఉదయం ఈ పెయింటింగ్ ను దొంగిలించాడు. అయితే.. 1913లో ఇటలీలోని ఫ్లోరెన్స్ లో విక్రయించడానికి ప్రయత్నించినప్పుడు పెయింటింగ్ ను తిరిగి పొందారు.

అనంతరం 1956లో మోనాలిసా రెండు దాడుల నుండి బయటపడింది. ఇందులో భాగంగా... ఒక వ్యక్తి రేజర్ బ్లేడుతో పెయింటిగ్ పై దాడి చేయగా.. మరో వ్యక్తి ఆ పెయింటింగ్ పైకి రాయిని విసిరాడు. ఆ దాడుల్లో ఆ చిత్రపటానికి జరిగిన చిన్నపాటి నష్టాన్ని సులభంగా మరమ్మత్తులు చేయగలిగారు.

అనంతరం సుమారు 18 ఏళ్ల తర్వాత 1974లో ఒక మహిళ రెడ్ కలర్ స్ప్రే ను తీసుకుని మ్యూజియంలోకి ప్రవేశించి, పెయింటింగ్ పై స్ప్రే చేసింది. అయితే ఆ పెయింటింగ్ కి ఉన్న సెక్యూరిటీ గ్లాస్ కారణంగా కళాకృతి దెబ్బతినకుండా ఉంది.తర్వాత మూడు దశాబ్దాలపాటు మోనాలిసాకు ఎలాంటి ఇబ్బందులు రాకపోయినా... 2009లో ఫ్రెంచ్ పౌరసత్వం నిరాకరించబడినందుకు నిరసనగా ఒక రష్యన్ మహిళ మోనాలిసాపై టీ కప్పును విసిరేసింది. ఆ దాడిలో కూడా సెక్యూరిటీ గ్లాస్ దెబ్బతినకుండా నిరోధించింది.

మళ్లీ దశాబ్ద కాలం తర్వాత 2022లో ఒక వ్యక్తి మోనాలిసాపై కేక్ ను అద్దే ప్రయత్నం చేశాడు. అప్పుడు కూడా ఆ కళాకృతి దెబ్బతినకుండా అలాగే ఉంది. మరో రెండేళ్ల తర్వాత 2024లో పలువురు పర్యావరణ కార్యకర్తలు మోనాలిసాను రక్షించే బుల్లెట్ ప్రూఫ్ గాజుపై సూప్ చల్లారు.. ఆ దాడిలో పెయింటింగ్ ఏమాత్రం దెబ్బతినలేదు.

**1971లో చిత్రలేఖనం 'ది వేవ్' దొంగతనం!:**

1971లో గుస్తావ్ కోర్బెట్ చిత్రలేఖనం 'ది వేవ్' లౌవ్రే మ్యూజియం నుండి దొంగిలించబడింది. ఈ దొంగతనం ప్రొఫెషనల్ దొంగలచే జరిగిందని చెబుతారు. అయితే ఆ చిత్రలేఖనం ఇప్పటికీ ఎక్కడుందో తెలియదు.. అది ఇప్పటికీ ఓ అదృశ్యం రహస్యమే!

**1983లో దొంగతనానికి ప్రయత్నం!:**

1983లో దొంగలు లౌవ్రే మ్యూజియం నుండి యూజీన్ డెలాక్రోయిక్స్ రాసిన 'లిబర్టీ లీడింగ్ ది పీపుల్' అనే 1830 నాటి ఫ్రెంచ్ విప్లవాన్ని చూపించే కళాఖండాన్ని దొంగిలించడానికి ప్రయత్నించారు. అయితే... ఆ ముఠా దొంగతనం చేసి పారిపోయే ముందు పట్టుబడింది. అదే ఏడాది మ్యూజియం నుండి రెండు కవచాలు దొంగిలించబడ్డాయి. వాటిని 2021లో తిరిగి పొందారు!

# ట్రంప్ కు బిగ్ టాస్క్ అప్పగించిన పుతిన్.. అది జరిగేపనేనా?




మిగిలిన యుద్ధాలన్నీ ఆపడం ఒకెత్తు.. అవిరామంగా కొనసాగుతోన్న రష్యా - ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపడం మరొకెత్తు అన్నట్లుగా ట్రంప్ పరిస్థితి మారిపోయిందనే చర్చ గత కొంత కాలంగా బలంగా వినిపిస్తోన్న సంగతి తెలిసిందే. కానీ.. నయానో భయానో ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ యుద్ధాని ఆపి, తన లెవెల్ వెడల్పు చేసుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భావిస్తున్నారని అంటున్నారు. అయితే ఈ విషయంలో ట్రంప్ కు అడుగడుగునా ఆటంకాలు ఏర్పడుతున్నాయి.ట్రంప్ తెచ్చే ప్రతిపాదనలకు అటు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కానీ, ఇటు రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ కానీ అంగీకరించడం లేదు. దీంతో.. ఇది ట్రంప్ కు పెద్ద సమస్యగా మారిందని ఒకరంటే.. ఇది ట్రంప్ సామర్థ్యానికి పరీక్ష అని మరొకరు అంటున్నారు. ఈ సమయంలో ఇటీవల ఉక్రెయిన్ కు క్షిపణులు అందిస్తామని పుతిన్ తో ట్రంప్ బెదిరింపు మాటలు కూడా మాట్లాడిన పరిస్థితి. ఈ సమయంలో ఆయన ముందు పుతిన్ బిగ్ టాస్క్ పెట్టినట్లు తెలుస్తోంది.అవును... ఏది ఏమైనా ఈ ఏడాదిలో రష్యా - ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపాలని అమెరికా అధ్యక్షుడు బలంగా ఫిక్సయ్యారని అంటున్నారు. పైగా ఇప్పటికే ఆపినట్లు చెప్పుకుంటున్న యుద్ధాలు అన్నీ ఒకెత్తు, ఈ రెండు దేశాల మధ్య యుద్ధం ఆపడం మరొకెత్తు అన్నట్లుగా పరిస్థితి మారిన నేపథ్యంలో.. ఇది ట్రంప్ కు ప్రిస్టేజ్ ఇష్యూగా మారిందని చెబుతున్నారు. ఈ సమయంలో పుతిన్ పెద్ద మెలికే పెట్టారనే విషయం తాజాగా తెరపైకి వచ్చింది.

**ఉక్రెయిన్ లో కీలక ప్రాంతాన్ని కోరుతోన్న పుతిన్!:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ మధ్య గత వారం జరిగిన సుదీర్ఘ ఫోన్ కాల్ సంభాషణలో ఓ కీలక విషయం ప్రస్తావనకు వచ్చినట్లు వైట్ హౌస్ అధికారులను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ ఓ ఆసక్తికర కథనం అందించింది. ఇందులో భాగంగా... దొనెట్స్క్ ప్రాంతాన్ని తమకు అప్పగించి తీరాల్సిందేనని పుతిన్ పట్టుపడుతున్నారని.. అందుకు ఉక్రెయిన్ ఒప్పుకోకపోవడంతోనే యుద్ధం కొనసాగుతోందని అంటున్నారు.ఈ క్రమంలో... ఇటీవల ట్రంప్ ఎదుట పుతిన్ ఓ ప్రతిపాదనను ఉంచినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా... ఇప్పటి తమ సేనల ఆధీనంలో ఉన్న జపొరిజియా, ఖేర్సాన్ ప్రాంతాలను ఉక్రెయిన్ కు అప్పజెప్పేందుకు సానుకూలతను వ్యక్తం చేశారని.. దీనికి ప్రతిగా ఉక్రెయిన్.. దొనెట్స్క్ ప్రాంతాన్ని సంపూర్ణంగా తమకు అప్పగించాలని కోరినట్లు వాషింగ్టన్ పోస్టు కథనంలో వెల్లడించింది. దీంతో... ఇప్పుడు ఈ విషయం వైరల్ గా మారింది.అయితే... పుతిన్ డిమాండ్లపై ఉక్రెయిన్ లేదా ఐరోపా సానుకూలంగా లేనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో... వాషింగ్టన్ పోస్టు కథనంపై అటు క్రెమ్లిన్ కానీ, ఇటు వైట్ హౌస్ కానీ స్పందించలేదు.

**ఆగస్టులోనే ఘాటుగా స్పందించిన జెలెన్ స్కీ!:**

వాస్తవానికి ఈ ఏడాది ఆగస్టు 15న అలస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్ తో భేటీ కానున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన ట్రూత్ సోషల్ లో వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా... రష్యా, ఉక్రెయిన్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదురుతుందని ఆశాభావం వ్యక్తంచేస్తూ.. శాంతి ఒప్పందం

కోసం కొన్ని భూభాగాలు వెనక్కి తీసుకోవడం, మార్చుకోవడం జరుగుతుందని చెప్పుకొచ్చారు.

దీంతో వెంటనే జెలెన్ స్కీ స్పందించారు. ఇందులో భాగంగా.. ఉక్రెయిన్ ప్రాదేశిక సమగ్రతను దెబ్బతీసే చర్చలను ఆమోదించబోమని.. శాంతి కోసం నిర్వహించే సమావేశాల్లో మా గళాన్ని వినిపించాల్సిందేనని.. ఆక్రమణదారులకు ఉదారంగా మా భూభాగాన్ని వదులుకోలేమని.. సూటిగా సుత్తి లేకుండా చెప్పిన పరిస్థితి. ఈ పరిణామాల నేపథ్యంలో... ఆ యుద్ధం ఆపడం ట్రంప్ కు అతిపెద్ద టాస్క్ లా మరింతగా మారుతుందనే కామెంట్లు వినిపిస్తున్నాయి.

**తోమహాక్ క్రూజ్ క్షిపణుల విషయంలో ట్రంప్ మౌనం!:**

ఉక్రెయిన్ కు తోమహాక్ క్రూజ్ క్షిపణులను అందించే విషయంపై ఇటీవల ట్రంప్ స్పందించిన సంగతి తెలిసిందే. అయితే తాజా పరిణామల నేపథ్యంలో ఉక్రెయిన్ కు ఆ ఆయుధాలు ఇచ్చే విషయంలో అమెరికా ఆచితూచీ వ్యవహరిస్తోందని తెలుస్తోంది. ట్రంప్ తో శుక్రవారం వాషింగ్టన్ లో జరిపిన చర్చల్లో తోమహాక్ క్షిపణుల సరఫరాపై అమెరికా నుంచి ఎలాంటి హామీ లభించలేదని తెలుస్తోంది.

# ఆయనకు 74, ఆమెకు 24... కన్యాశుల్కం ఎన్ని కోట్లంటే...!



: వివాహం విషయంలో వయసులో వ్యత్యాసాలు ఉంటాయనే సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా సహజంగా వధువు కంటే వరుడి వయసు కాస్త ఎక్కువగా ఉండగా.. అరుదైన సందర్భాల్లో వధువు వయసు ఎక్కువగా ఉంటుంది. అది కూడా సింగిల్ డిజిట్ లోనే ఉంటుంది! అయితే తాజాగా వెలుగులోకి వచ్చిన ఓ వివాహంలో వరుడికి వధువుకి ఉన్న వయసు అంతరం 50 ఏళ్లు! ప్రస్తుతం ఈ వివాహం నెట్టింట హాట్ టాపిక్!అవును... టార్మాన్ అనే 74 ఏళ్ల వ్యక్తి తన కంటే సుమారు 50 సంవత్సరాలు వయసులో చిన్నదైన మహిళను పెళ్లాడాడు. ప్రస్తుతం ఆమె వయసు 24 ఏళ్లుగా చెబుతున్నారు. పైగా... ఈ పెళ్లి కోసం ఆ యువతికి ఆ వ్యక్తి ఏకంగా రూ.2 కోట్లు కన్యాశుల్కం చెల్లించాడు. ఈ వివాహం ఇండోనేసియాలో జరగ్గా.. పలానా బ్యాంక్ వారి ఆర్థిక సహాయంతో అనే ప్రకటన ఇప్పుడు మరింత వైరల్ గా మారింది.సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ నివేదిక ప్రకారం.. అక్టోబర్ 1న తూర్పు జావాలోని పాసిటన్ రీజెన్సీలో విలాసవంతమైన వివాహం జరిగింది. అక్కడ వరుడు 74 ఏళ్ల టార్మాన్ గా గుర్తించబడగా.. వధువు షెలా అరికా (24)గా గుర్తించబడింది. ఈ వివాహం కోసం టార్మాన్ ఎదురు కట్నాన్ని బహిరంగంగా సమర్పించడం గమనార్హం.

**ఫోటోగ్రాఫర్లకు డబ్బులు ఇవ్వలేదంట!:**

వాస్తవానికి ఈ వివాహం ఈ స్థాయిలో వెలుగులోకి రావడం వెనుక ఓ కీలక కారణం ఉందంట. ఇందులో భాగంగా... వివాహం అనంతరం ఫొటోగ్రాఫర్ లకు మాత్రం డబ్బులు ఇవ్వకుండా ఈ జంట తప్పించుకున్నారట. దీంతో.. పెళ్లి అయిన తర్వాత తమకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకుండా నవదంపతులు అదృశ్యమయ్యారని ఆ సంస్థ ఆరోపించింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేసింది. దీంతో అధికారులు దర్యాప్తు ప్రారంభించారని అంటున్నారు. మరోవైపు.. ఈ వివాహం వద్దు అంటూ ఆ యువతిని తాము ముందే హెచ్చరించామని వధువు తరఫు బంధువులు చెబుతున్నారు. అయినప్పటికీ.. ఆమె తమ మాటలను పట్టించుకోలేదని అంటున్నారు.

**బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో..!:**

ఈ వివాహం అనంతరం తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్న టార్మాన్.. సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా... తన వివాహం విషయంలో కన్యాశుల్కం నిజమైనదని.. అందుకు ఇండోనేషియాకు చెందిన బ్యాంక్ సెంట్రల్ ఆసియా (బీసీఏ) సహకారం అందించిందని ధృవీకరించారు. ఇదే సమయంలో.. వధువును విడిచిపెట్టాడనే వాదనలను కూడా అతను ఖండించాడు.

# నయా అసురుల ముందు నరకాసురుడు చిన్నబోతున్నాడు !



అసురుడు అంటే రాక్షసుడు. అసలు రాక్షసుడు అంటే ఎవరు. ఈ ప్రశ్నకు జవాబు సులభమే అయితే అదే సమయంలో కష్టమే. రాక్షస ప్రవృత్తి ఉన్న వారు అని అనొచ్చేమో. ఆ ప్రవృత్తి ఎవరికి ఉంది ఎవరికీ లేదు అన్నది మరో చర్చ. నిజానికి వెలుగు నీడలు పగలు రాత్రులు అన్నట్లుగా ప్రతీ మనిషిలోనూ దైవిక గుణాలతో పాటు అసుర గుణాలూ ఉంటాయి. సందర్భం వచ్చినపుడు అవి బయటపడుతూ ఉంటాయి. ఒక్క మనిషిలోనే ఎన్నో షేడ్స్, ఎన్నో కోణాలు, మరెన్నో రూపాలు. ఒక మనిషి నిండు జీవితం తీసుకుంటే అన్నీ దైవిక లక్షణాలతోనే సాగేడా అంటే డౌటే. ఎందుకంటే ఇక్కడ సమస్య మనిషి కాదు పరిస్థితులు.

**వారే బెటర్ :**

అసురులు పాత కాలంలో చాలా భయంకరంగా ఉంటారని అంటారు. అయితే ఎవరూ చూడలేదు, పాత బ్లాక్ అండ్ వైట్ సినిమాలలో అలా పాత్రలను తీర్చిదిద్దారు. వాటిని ప్రమాణంగానే రాక్షసుడు కడు భయంకరుడు. రూపం చూస్తేనే తెలిసిపోతాడు. మాట తీరుతో హావ భావ ప్రకటనలతో ఇంకా తెలిసిపోతాడు. అయితే ఈ తరహా రాక్షసులతో కొంత సుఖం ఉంది. ముందు జాగ్రత్త పడవచ్చు. రూపాలు కర్కశంగా కనిపిస్తాయి కాబట్టి వీలుంటే తప్పించుకోవచ్చు.

**నయా అసురులు :**

అసలు సమస్యల్లా ఈ నయా అసురులతోనే వస్తోంది. వీరు మేక వన్నె పులులు. పైకి నవ్వుతూ ఉంటారు. అందంగా కనిపిస్తారు. పూర్తిగా నమ్మ బుల్ గా ఉంటారు. అలాగని నమ్మేస్తే చాలు ప్రాణాలు తీస్తారు. తడి గుడ్డతో గొంతు కోస్తారు. వీరు మంచివారిగా కనిపిస్తూనే ముంచే వారుగా ఉంటారు. అయితే వీరి గుట్టు ఎలా తెలుస్తుంది అంటే దిగే దాకా లోతు తెలియదన్నట్లుగా వీరి బారిన పడి బలి అయిపోయేదాకా అసలు తెలియదు. ఆ మీదట తెలిసినా లాభం ఉండదు. అంటే భయపడాల్సింది ఈ నయా అసురుల గురించే అన్న మాట.

**గజానికొకడు :**

గజానికొకడు గాంధారీ పుత్రుడు అని కవి బాలగంగాధర్ తిలక్ కవిత రాశారు. గాంధారీ పుత్రుడు అంటే దుర్యోధనుడు అన్న మాట. నిజానికి దుర్యోధనునికి మరో పేరు సుయోధనుడు. అంటే మంచి వాడు కిందనే తన వారికి లెక్క. పగ వారికే ధుర్యోధనుడు అన్న మాట. మరి ఆ కాలంలో వీరు భయంకరమైన అసురులుగా కనిపించారు అవతల పక్షానికి కానీ తమ పక్షానికి మాత్రం మహా రాజులుగా రారాజులుగా కనిపించారు. అంటే వీరిని రెండవ కోణంలో చూసేవారికే ప్రమాదం అన్న మాట. కానీ గజానికి ఒక గాంధారి పుత్రుడు ఉన్న ఈ లోకంలో వీరి బారిన పడిన వారికి ఇంతే సంగతులు. ఎందుకంటే వీరు మభ్యపెట్టి మోసం చేసేవారు. వంచించి వధించేవారు. ఆధునిక కాలంలో అన్ని చోట్లా తిష్ట వేసుకుని కూర్చుకున్నారు. ముఖానికి పౌడర్ రాసుకున్నంత తేలికగా మంచితనాన్ని పూసుకుని నటిస్తున్నారు.

**ఎక్కడో అనుకుంటే :**

అసురులు అని వారు ఎక్కడో ఉన్నారని భావిస్తే పప్పులో కాలేసినట్లే. అసురుడు అని ముఖం మీద రాసి పెట్టి ఉండదు కాబట్టి అందరితో జాగ్రత్తగా ఉండాలి. వీలైనంతవరకూ అనుమానం చూపులతోనే ముందుకు సాగాల్సిందే. ఏది నుయ్యి ఏది గొయ్యి అని క్షణక్షణ పరీక్ష చేసుకుంటూ స్వీయ పరిశీలన చేసుకుంటూ సాగాలి. ఈ అసుర గణాన్ని కనిపెట్టి పని పట్టడం ఆ దేవ దేవుళ్లకూ సాధ్యపడదు కాబట్టే కలియుగంలో వారు కూడా అవతారాలు ఎత్తడం మానేసారు. కానీ రాక్షస గణాలు మాత్రం వేల రూపాలలో జనాల మధ్యనే తిరుగుతున్నాయి. కాటు వేసి వేటు వేసి తమ కసిని చాటుకుంటూనే ఉన్నాయి.

**నరకాసురుడైతే :**

దీపావళి పండుగ అంటే నరకాసుర వధ అని అంటారు. దసరా అయిటే మహిషాసురుని వధించి చేసుకునే పండుగ అని చెబుతారు. అయితే పాపం వీరంతా అనిపిస్తుంది. ఎందుకంటే వారి కంటే అరవీర భయంకరులు తిరుగుతున్న వర్తమానంలో వారినే ఇంకా విలన్లుగా చూస్తూ వారే ప్రమాదం అని భావిస్తూ అదే తీరున ఆత్మ వంచన చేసుకుంటూ సాగుతున్న లోకానికి కాలం ఇచ్చే సందేశం ఒక్కటే. ఇది కలికాలం సుమా అని. ఇక్కడ అడుగుకో అసురుడున్నాడు తస్మాత్ జాగ్రత్త అని.

# పారిస్ మ్యూజియంలో 'ధూమ్' తరహా దోపిడీ... షాకింగ్ అప్ డేట్స్!



'ధూమ్' సినిమాల్లో జరిగిన దొంగతనాల తరహాలో ఊహించని రీతిలో ఓ షాకింగ్ దోపిడీ జరిగిందనే విషయం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఇందులో భాగంగా... ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన పారిస్ లోని లౌవ్రే మ్యూజియంలో దొంగలు పడ్డారని.. నెపోలియన్ కాలం నాటి విలువకట్టలేని సుమారు తొమ్మిది ఆభరణాలను దోచుకున్నారని తెలుస్తోంది.అవును.. రోజూ వేల మంది సందర్శకులతో కిటకిటలాడే పారిస్ లోని ప్రపంచ ప్రఖ్యాత లౌవ్రే మ్యూజియం ఆదివారం మూసివేయబడింది. అందుకు కారణం... ఆ మ్యూజియంలో భారీ దొంగతనం జరిగిందని తెలుస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. దొంగలు సీన్ నది వైపు నుండి మ్యూజియంలోకి ప్రవేశించి, గూడ్స్ లిఫ్ట్ ద్వారా గదిలోకి ప్రవేశించి, బైక్ లపై పారిపోయారు.ఫ్రెంచ్ సాంస్కృతిక మంత్రి రచిదా దాటి సోషల్ మీడియా పోస్ట్ లో ఈ సంఘటనను ధృవీకరించారు. రిపోర్ట్ చేయడానికి ఎటువంటి గాయాలు లేవని.. తాను, మ్యూజియం బృందాలు, పోలీసులతో పాటు సంఘటనా స్థలంలో ఉన్నామని.. దర్యాప్తు జరుగుతోందని పేర్కొన్నారు. ఇదే సమయంలో.. అమూల్యమైన వారసత్వ సంపద దొంగిలించబడిందని ఫ్రెంచ్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

**దోపిడీ ఎలా జరిగింది?:**

ఫ్రెంచ్ దినపత్రిక లె పారిసియన్ ప్రకారం... నిర్మాణం జరుగుతున్న సీన్ ముఖంగా ఉన్న ముఖభాగం నుండి దొంగలు ది లౌవ్రేలోకి ప్రవేశించారు. అనంతరం.. అపోలో గ్యాలరీలోని టార్గెట్ చేసుకున్న గదికి నేరుగా ప్రవేశం పొందడానికి వారు గూడ్స్ లిఫ్ట్ ను ఉపయోగించారని తెలుస్తోంది. ఆ గ్యాలరీలోనే ఫ్రెంచ్ క్రౌన్ జ్యువెల్స్ ప్రదర్శన ఉంది.దొంగలు దొంగతనం చేయడానికి చిన్న చైన్సాలను తీసుకెళ్లి, పని పూర్తైన తర్వాత బైక్స్ పై అక్కడి నుండి వెళ్లిపోయారని భావిస్తున్నారు. మెసొపొటేమియా, ఈజిప్ట్, శాస్త్రీయ ప్రపంచం నుండి యూరోపియన్ కళాకారుల వరకు పురాతన వస్తువులు, శిల్పాలు, చిత్రలేఖనాలతో పాటు సుమారు 33,000 కంటే ఎక్కువ కళాఖండాలకు నిలయంగా ఈ మ్యూజియం ఉంది.ఇదే మ్యూజియంలో ప్రధాన ఆకర్షణలలో మోనాలిసా, వీనస్ డి మిలో, వింగ్డ్ విక్టరీ ఆఫ్ సమోత్రేస్ ఉన్నాయి.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## వెన్నునొప్పితో పాటు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..? పెద్దపేగు క్యాన్సర్ సంకేతాలు కావచ్చు !

ఈ రోజుల్లో క్యాన్సర్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా పెద్దపేగు క్యాన్సర్ కేసుల్లో పెరుగుదల ఆందోళన కలిగిస్తోంది. గతంలో వృద్ధులకు మాత్రమే వచ్చిన ఈ మహమ్మారి, ఇప్పుడు 50 ఏళ్లలోపు వారిని కూడా వేధిస్తోంది. ఈ వ్యాధితో మరణం ముప్పు కూడా ఎక్కువే. పేవలవ జీవనశైలి, చెడు అలవాట్లు, జన్యువులు దీనికి కారణాలు. అయితే వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చు. పెద్దపేగు క్యాన్సర్ లక్షణాలను కాలిఫోర్నియాకు చెందిన ప్రముఖ డాక్టర్ జో విట్టింగ్టన్ వివరించారు. అవేంటో చూద్దాం.

### మలంలో రక్తం

మలంలో రక్తం కనిపించడం పెద్దపేగు క్యాన్సర్ లక్షణం. పేగులో పెరుగుతున్న కణితి నుంచి రక్తస్రావం అవుతూ, అది మలంలో కనిపిస్తుంది.

### పల్చబడే మలం

మలం గతంలో కంటే చాలా పల్చగా వస్తుంటే, అది ప్రమాదకరమైన వ్యాధికి సంకేతం కావచ్చు. పేగులో కణితి లేదా గడ్డ ఏర్పడటం వల్ల మలం వెళ్లే దారికి అడ్డుపడవచ్చు. దాంతో మలం సన్నగా రావొచ్చు. కేవలం ఆకారం మాత్రమే కాదు, పరిమాణం కూడా ముఖ్యమే.

# ‘చక్కని గుండె’ కోసం అమెరికా హార్ట్ అసోసియేషన్ సూచిస్తున్న ఆహారం

**గుండె జబ్బుల విషయంలో ఆహారం కీలక పాత్ర**

**కొన్ని రకాల ఆహారంతో రక్తపోటు, కొలెస్ట్రాల్ ముప్పు**

**నాలుగు రకాల డైట్ నమూనాలను వెల్లడించిన యూఎస్ సంస్థ**



తీసుకునే ఆహారం, జీవనశైలి గుండెపై ఎంతో ప్రభావం చూపిస్తాయి. నేడు గుండె జబ్బులు పెరిగిపోవడానికి ఆహారం విషయంలో సరైన నియమాలు పాటించకపోవడం ప్రధాన కారణం కాగా, సరైన నిద్ర లేకుండా, శారీరక వ్యాయామం లేని జీవన విధానం కూడా ప్రభావం చూపిస్తోంది. మరి ఈ క్రమంలో గుండెకు హాని చేయని ఆహారం ఏది? అన్న సందేహం ఎక్కువ మందికి వస్తుంటుంది. ఎందుకంటే ఆహారం విషయంలో ఒక్కొక్కరు ఒక్కో రకంగా చెబుతుండడంతో పెద్ద అయోమయం నెలకొంది. అందుకే అమెరికన్ హార్ట్ అసోసియేషన్ గుండె జబ్బుల రిస్క్ ను తగ్గించే పలు రకాల డైట్ వివరాలను విడుదల చేసింది.

**ఆహారం పాత్ర**

గుండె జబ్బుల విషయంలో ఆహారం పాత్ర కచ్చితంగా ఉంటుంది. మనం తీసుకునే ఆహారం రక్తపోటు నియంత్రణపై ప్రభావం చూపిస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. ఈ రెండూ గుండె జబ్బులకు కారణమయ్యే పెద్ద సమస్యలు. కనుక రక్తపోటు, కొలెస్ట్రాల్ ను పెంచని ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

**డాష్ డైట్**

డాష్ అంటే.. డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్ టెన్షన్. రక్తపోటును నియంత్రణలో ఉంచేందుకు రూపొందించిన ఆహార నమూనా ఇది. ఉప్పు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలను తీసుకోవాలి. పాల ఉత్పత్తులు తీసుకోవచ్చు కానీ తక్కువ ఫ్యాట్ ఉండేవి ఎంపిక చేసుకోవాలి. లీన్ ప్రొటీన్ తీసుకోవాలి.

**పెస్కాటేరియన్ డైట్**

ఇది శాకాహారం. పండ్లు, కూరగాయలు, నట్స్, సీడ్స్, తృణ ధాన్యాలు, డైరీ ఉత్పత్తులను ఈ ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. మీట్, చికెన్ కు దూరంగా ఉండాలి. కావాలంటే చేపలను తీసుకోవచ్చు.

**మెడిటెర్రానియన్ డైట్**

ఇది మంచి సమతులాహారం. ఆరోగ్యకరమైన ఆహారంగా దీనికి గుర్తింపు కూడా లభించింది. మొక్కల ఆధారిత ఆహారం ఇది. తృణ ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, నట్స్, మూలికలు, దినుసులు, పప్పు ధాన్యాలను ఇందులో భాగంగా తీసుకోవాలి. యుగర్ట్, చీజ్, చికెన్, గుడ్లను పరిమితంగా తీసుకోవచ్చు.

**లాక్టో ఓవో వెజిటేరియన్ డైట్**

మొక్కల ఆధారిత ఆహారానికితోడు డైరీ ఉత్పత్తులు, గుడ్లను ఇందులో తీసుకోవచ్చు. గుడ్లు మినహా చికెన్, చేపలు, మీట్ ను కూడా తీసుకోకూడదు.

# డయాబెటిస్ ఉన్న వారు పుచ్చకాయ తినొచ్చా..?

**పుచ్చకాయలో గ్లైసిమిక్ ఇండెక్స్ కొంచెం ఎక్కువే**

**అయినా 92 శాతం నీరు, మిగిలినది ఫైబర్**

**విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ, కేలరీలు తక్కువ**

**మోస్తరుగా తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు**





వేసవిలో ఎక్కువ మంది ఇష్టంగా తినే పండ్లలో పుచ్చకాయ కూడా (వాటర్ మెలాన్) ఒకటి. రుచితో పాటు అధిక శాతం నీరు ఉండే పుచ్చకాయ పోషకాల నిలయం. పుచ్చకాయలో సహజ చక్కెర పరిమాణం అధికంగా ఉంటుంది. దీంతో దీన్ని డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్న వారు తినొచ్చా? అన్న సందేహం వస్తుంటుంది. దీనికి నిపుణులు పరిమితంగా తినొచ్చని సూచిస్తున్నారు. వాటర్ మెలాన్ లో కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్ ఏ, సీ, ఫైబర్ ఉండడం అనుకూలం. లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కూడా లభిస్తుంది. ఇది కేన్సర్, గుండె జబ్బుల నుంచి రక్షణనిచ్చే యాంటీ ఆక్సిడెంట్. పుచ్చకాయలో 92 శాతం నీరే ఉంటుంది. మిగిలినది ఫైబర్. కనుక పండ్లలో ఇదొక మంచి ఎంపిక అవుతుంది. అధిక నీటి పరిమాణం వల్ల వేసవిలో శరీరంలో తగినంత నీటి పరిమాణం ఉండేందుకు ఈ పండు అనుకూలిస్తుంది. ఇందులో ఫొలేట్, పొటాషియం, ఫైటో కెమికల్స్, మినరల్స్ కూడా ఉంటాయి.

వాటర్ మెలాన్ గ్లైసిమిక్ ఇండెక్స్ 72. ప్రతీ పదార్థానికీ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉంటుంది. అంటే తిన్న తర్వాత ఎంత వేగంగా గ్లూకోజ్ గా మారిపోతుందన్నది ఈ ఇండెక్స్ చెబుతుంది. జీఐ 72 అంటే మోస్తరు నుంచి అధికం అని అర్థం. మధుమేహులు జీఐ తక్కువగా ఉన్నవి తీసుకుంటే మంచిది. మరి పుచ్చకాయలో జీఐ కొంచెం ఎక్కువగా ఉన్నందున తీసుకోవచ్చా? అన్న సందేహం తప్పకుండా వస్తుంది. కాకపోతే పుచ్చకాయలో 92 శాతం నీరు, మిగిలినది ఫైబర్ అవ్వడం వల్ల, తిన్న వెంటనే అది గ్లూకోజ్ గా మారిపోదు. ఫైబర్ ఉండడం వల్ల నిదానంగానే రక్తంలోకి విడుదల అవుతుంది. అందుకని పరిమితంగా తీసుకోవడం మధుమేహులకూ మంచిదే.

# బొంబాయి పారిశ్రామికవేత్తతో అమీషా డేటింగ్



బద్రి- సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది అమీషా పటేల్. పవన్ కల్యాణ్ - రేణు దేశాయ్ లతో పాటు, అమీషా నటనకు మంచి పేరొచ్చింది. అదే సమయంలో - కహోనా ప్యార్ హై- చిత్రంతో బాలీవుడ్ కి కూడా పరిచయమైంది. హృతిక్ రోషన్ లాంటి డెబ్యూ సరసన అమీషా అవకాశం అందుకుంది. అమీషా కెరీర్ ఆరంభ చిత్రాలు పాథ్ బ్రేకింగ్ హిట్లుగా నిలిచాయి. ఆ తర్వాత వరుసగా అగ్ర హీరోల సరసన అవకాశాలు అందుకుంది. తెలుగులో మహేష్, బాలకృష్ణ లాంటి పెద్ద హీరోల సినిమాల్లో నటించింది.అయితే బాలీవుడ్ లో కొన్నేళ్ల పాటు తన ఆట సాగినా కానీ, ఇటీవలి కాలంలో ఆశించిన అవకాశాల్లేవ్. నవతరం నటీమణుల నుంచి తీవ్రమైన పోటీని ఎదుర్కొంటున్న అమీషా పటేల్ 50 వయసులోను స్పీడ్ చూపించాలని కలలు కంటున్నా అది పాజిబుల్ కాలేదు. కెరీర్ మ్యాటర్ అలా ఉంచితే అమీషా ఇప్పటికీ ఒంటరిగానే ఉండిపోవడం ఆశ్చర్యపరుస్తోంది. అయితే లేటు వయసులోను తనలో సగం వయసున్న కుర్రాళ్ల నుంచి డేటింగ్ ప్రపోజల్స్ వస్తున్నాయని అమీషా పటేల్ తెలిపింది. చాలా మంది ధనవంతులు తన గురించి కాపు కాసుకుని కూచున్నారని, కానీ తానే ప్రపోజల్స్ నచ్చక తిరస్కరిస్తున్నానని తెలిపింది. అంతేకాదు.. తన మనసు దోచే రాకుమారుడి కోసం వేచి చూస్తున్నానని, అతడు అకస్మాత్తుగా తనను వెతుక్కుంటూ వస్తాడని కూడా చెబుతోంది.






వివాహానికి సిద్ధంగా ఉన్నాను.. నేను సమర్థుడైన వ్యక్తి కోసం చూస్తున్నాను. సంకల్పం ఉన్నచోట మార్గం ఉంటుంది. సరైన సమయంలో నన్ను కనుగొని నన్ను ఆశ్చర్యపరిచే వ్యక్తి నాకు ఇష్టమైనవాడు... అని కూడా అమీషా చెప్పింది. మగాడు మానసికంగా పరిణతి చెందినవాడై ఉండాలి. నేను చాలా మంది పెద్దోళ్ల(ఆర్థికంగా)ను కలిశాను. కానీ వారి ఐక్యూ ప్రాక్టికల్ గా సున్నా.. అని కూడా చెప్పింది. అసలు పెళ్లిని ఎందుకు కాదనుకోవాల్సి వచ్చింది? అని ప్రశ్నిస్తే.. పెళ్లయితే నటనను వదిలేసి ఇంట్లోనే ఉండాలి. పెళ్లి తర్వాత ఇంట్లోనే ఉండాలని వరుడు ఆశించినందున గత ప్రతిపాదనలు తిరస్కరించానని కూడా అమీషా తెలిపింది. మనల్ని ప్రేమించేవాళ్లు మన కెరీర్ బావుండాలని కోరుకోవాలి. నా కెరీర్‌లో- ప్రేమలో కూడా నేను చాలా కోల్పోయాను. నేను కొన్నిసార్లు రెండింటినీ వదులుకున్నాను.. నేను రెండు అనుభవాల నుండి నేర్చుకున్నాను అని అమీషా తెలిపింది.బాలీవుడ్ లో అడుగుపెట్టక ముందే తాను దక్షిణ బొంబాయికి చెందిన ప్రముఖ పారిశ్రాకవేత్త కుటుంబంలోని యువకుడిని ప్రేమించానని తెలిపింది. అతడి నేపథ్యం విద్య ఫ్యామిలీ సెటప్ ప్రతిదీ రిచ్. కానీ నేను సినీనటిగా కొనసాగుతానని అడిగితే, అతడు ఒప్పుకోలేదు. అందుకే నేను ప్రేమ కంటే నా కెరీర్‌ను ఎంచుకున్నాను అని తెలిపింది. -గదర్ 2- తర్వాత అమీషా కెరీర్ పూర్తిగా ఖాళీ అయిపోయింది. తదుపరి కొత్త ప్రాజెక్టును ప్రకటించాల్సి ఉంది.

**నా తల్లిదండ్రుల పెళ్లికి ఇందిరమ్మ**

మా తాత గారు బారిస్టర్ రజనీ పటేల్. నాటి ప్రధాని ఇందిరా గాంధీతో మా తాత గారికి మంచి అనుబంధం ఉంది. ఇందిరా గాంధీకి కుదిరిన రోజు 4 జూలై. అందుకే ఆ తేదీన %-%తాజ్ మహల్ ప్యాలెస్%-% హొటల్ బుక్ చేసి పెళ్లి ఏర్పాట్లు చేసారు. అలాగే నేను పుట్టిన తర్వాత నన్ను మొదటగా చూడటానికి వచ్చినది ఇందిరమ్మ గారేనని అమీషా తెలిపింది. ఆ రోజుల్లో అగ్ర హీరోలు తమ ఇంటికి వచ్చేవారని, ఎం.ఎఫ్ హుసేన్ తమ ఇంటి గోడలపై పెయింటింగ్స్ చేసారని కూడా అమీషా గర్వంగా తెలిపింది. గొప్ప వాళ్లతో తమ కుటుంబానికి ఉన్న కనెక్షన్స్ గురించి అమీషా పటేల్ సుదీర్ఘంగా మాట్లాడింది.

# బ్లాక్ డ్రెస్ లో హీట్ పెంచిన దిశా పటాని..



బాలీవుడ్ బోల్డ్ బ్యూటీ దిశా పటాని అత్యంత స్టైలిష్ నటీమణులలో ఒకరని మరోసారి నిరూపించుకుంది. తాజాగా దిశాపటాని ముంబైలో జరిగిన ఓ ఈవెంట్లో బ్లాక్ డ్రెస్ లో మెరిసింది. రీసెంట్గా ముంబైలో జరిగిన ఓ ఈవెంట్లో దిశాపటాని బ్లాక్ కలర్ షీర్ కార్సెట్ డ్రెస్ ధరించి అందర్నీ ఆకర్షించింది. దిశా పటాని అందం ఆ డ్రెస్ లో మరింత అద్భుతంగా కనిపించడమే కాకుండా చాలామందిని అసూయపడేలా చేసింది.. తన సిగ్నేచర్ స్టైలింగ్ తో ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. ప్రస్తుతం దిశా పటానికి సంబంధించిన ఈ బ్లాక్ కలర్ డ్రెస్ లో ఉండే ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దిశా పటాని బ్లాక్ కలర్ లేస్ కార్సెట్ ని ధరించి ఆమెలో ఉన్న బోల్డ్ నెస్ ని మరోసారి బయట పెట్టింది..దిశా పటాని తన బోల్డ్ నెస్ కి అనుగుణంగా ఉండే ఫిట్టెడ్ సిల్హౌట్ తో పెయిర్ చేసిన షీర్ ఫ్యాబ్రిక్ డ్రెస్ ని వేసుకుంది. అలాగే గోల్డ్ చైన్ మినీ బ్యాగ్ ని వేసుకొని కర్లీ హెయిర్ తో సింపుల్గా తన లుక్ ని కంప్లీట్ చేసింది. అలా దిశపటాని బోల్డ్ దుస్తులు వేసుకున్నప్పటికీ అక్కడ ఉన్న వారితో మాట్లాడేటప్పుడు చాలా ఆత్మవిశ్వాసంతో చిరునవ్వుతో పలకరించింది. ప్రస్తుతం దిశా పటానీకి సంబంధించిన ఈ ఫోటోలు, వీడియోలు నెట్టింట చక్కర్లు కొట్టడంతో చాలామంది అభిమానులు ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తూ దిశా పటాని అంటేనే హాట్ నెస్ కి నిర్వచనం లాంటిది.. ఇలాంటి డ్రెస్ లకు దిశా పటానీ మాత్రమే అర్హురాలు అన్నట్లుగా కామెంట్లు పెడుతున్నారు.. అలా ఎప్పుడూ పొట్టి పొట్టి బట్టలు వేసుకుంటూ హాట్ ఫోజులు ఇస్తూ సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంటుంది దిశా పటాని.ఈ హీరోయిన్ సినిమాల విషయానికి వస్తే.. దిశా పటాని మొదట సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది.తెలుగు సినిమా ద్వారానే.. మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన లోఫర్ మూవీతో 2015లో సినీ ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసింది. ఈ సినిమా తర్వాత ఎంఎస్ ధోని: ది అన్ టోల్డ్ స్టోరీ అనే సినిమాలో నటించి గుర్తింపు తెచ్చుకుంది. అలా టాలీవుడ్ ద్వారా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చినప్పటికి ఎక్కువ గుర్తింపు మాత్రం బాలీవుడ్ సినిమాల ద్వారానే తెచ్చుకుంది. అలా బాలీవుడ్ లో ఈ హీరోయిన్ నటించిన భాగి-2, రాధే,యోధ,మలంగ్ వంటి సినిమాలు పేరు తెచ్చిపెట్టాయి.

గత ఏడాది దిశా పటాని బ్లాక్ బస్టర్ హిట్ అయినటువంటి కల్కి 2898 %ూణ% మూవీలో ఒక కీ రోల్ పోషించింది. దిశాపటాని అప్ కమింగ్ సినిమాల విషయానికి వస్తే ..వెల్కమ్ టు ద జంగిల్,మలంగ్ మూవీకి సిక్వెల్ గా వస్తున్న మలంగ్-2 వంటి బాలీవుడ్ సినిమాలతో పాటు తమిళంలో ఓ సినిమా చేస్తున్నట్టు తెలుస్తుంది.